19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 23 ఫిబ్రవరి 2025



## హైకోర్టు జస్టిస్‌ను కలిసిన జిల్లా కలెక్టర్

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 22 :** జగిత్యాల జిల్లా కేంద్రానికి వచ్చిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్ల కార్తీక్ ను శనివారం పోలీస్ గెస్ట్ హౌస్ లో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్.....నోరు హద్దులో ఉంచి మాట్లాడు

◆కాంగ్రెస్ పై పోరాడుతున్న చరిత్ర బీజేపీదే

◆కేటీఆర్ పై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 22 :** రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచంగా నిలిచారని, వీరిద్దరూ ఆర్ఎస్ బ్రదర్సేనంటూ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఏమన్నారంటే...కేటీఆర్ కు పనీపాట లేదు. ప్రజలెవరూ దేఖడం లేదు. ఎమ్మెల్సీ అభ్యర్థులే దొరకక ఎన్నికల బరి నుండి పారిపోయినోడు. కాంగ్రెస్ కు లోపాయికారీ సపోర్ట్ చేస్తున్నది మీరే. అందుకే కాళేశ్వరంలో, ఫోన్ ట్యాపింగ్, బామ్మర్ది ఫాంహౌజ్ లో డ్రగ్స్ కేసు, ఫార్ములా ఈ రేసు స్కాంలో కచ్చితమైన ఆధారాలున్నా మిమ్ముల్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు. అంటే నిజమైన కేఆర్ బ్రదర్స్ (కేటీఆర్, రేవంత్ రెడ్డి) మీరే. నీ దొంగ నాటకాలు బంద్ చేయ్. నీది బిచ్చపు బతుకు. ఇంకా నీ అహంకారం పోలే. నీ బతుకంతా నా దగ్గర ఉంది. పర్సనల్ గా పోవద్దని నేను ఆగుతున్నా. సవాల్ చేస్తే అవన్నీ బయటపెడతా. నాపై లీగల్ నోటీసు ఇచ్చి పారిపోయిన పరికిపందవు నువ్వు. కేసీఆర్ లేకపోతే నిన్ను కుక్కలు కూడా దేకవు. కేసీఆర్ అనేటోడు లేకపోతే నిన్ను రాళ్లతో కొడతారు. అమెరికాలో చిప్పలు కడిగినోడివి. తెలంగాణ ఉద్యమం తీవ్ర స్థాయిలో జరుగుతుంటే ఇక్కడికి వచ్చి ఉద్యమం పేరు చెప్పి టిక్కెట్లు దండుకున్నోడివి. అయ్యపేరు చెప్పి బతుకతలే.నేను సామాన్య కార్యకర్తను. కింది స్థాయి నుండి ఉద్యమాలు చేసి లాఠీదెబ్బలు తిని జైళ్లకు పోయి ఈ స్థాయికి వచ్చిన సామాన్య కార్యకర్తను నేను. మీ అయ్య ఉద్యమకారుడిగా చలామణి అవుతుంటే ఇక్కడ దోశలేసినట్లు ఫోజులిచ్చి సిరిసిల్లలో మహేందర్ రెడ్డికి దక్కాల్సిన టిక్కెట్ ను గుంజుకుని పోటీ చేసి నీ సొంత పార్టీ నాయకులనే మోసం చేసిన చరిత్ర నీది. నువ్వు అవినీతి పరుడివే. రేవంత్ రెడ్డి అవినీతి పరులే. కాంగ్రెస్ పై కొట్లాడేది బీజేపీయే. అందుకే మీ పార్టీకి పోటీ చేయడానికి అభ్యర్థులే కరువయ్యారు. మీరు చేసిన అవినీతికి అరెస్ట్ కాకుండా ఉండేందుకు కేసీఆర్ ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల వద్దకు పోయి డబ్బులు ఇచ్చి వస్తున్నడు. కాంగ్రెస్ కు మీ పార్టీ ఏటీఎంలా మారింది. నువ్వు ఇంకోసారి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. యూజ్ లెస్ ఫెలో... నోరుంది కదా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే రాళ్లతో కొడతరు. నీలెక్క పైసలిచ్చి బీరు, బిర్యానీలతో సభలు పెట్టి పార్టీ నడిపే చరిత్ర బీజేపీది కాదు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సవాల్ ను స్వీకరిస్తున్నాం. డేట్, టైం, వేదిక ఫిక్స్ చేయమని కోరుతున్నా. మా పార్టీ అధ్యక్షులు ఎవరి పేరును ప్రతిపాదిస్తే... వారు సీఎంతో చర్చకు సిద్ధం. 14 నెలల రేవంత్ రెడ్డి పాలనపైన, 10 ఏళ్ల కేసీఆర్ పైన, మోదీ

2లో

## కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని మెజార్టీతో గెలిపించుకుందాం

◆రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 22 :** ఈనెల 27న పట్టభద్రుల శాసనమండలికి జరిగే ఎన్నికల్లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు శనివారం సాయంత్రం రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ ఐఏఎన్టియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీధర్ బాబు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉపాధ్యాయుల సమస్యలపై పూర్తి పరిజ్ఞానంతో ఉన్న అల్ ఫోర్స్ కళాశాలల కరస్పాండెంట్ నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని శ్రీధర్ బాబు అన్నారు. టిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాల్లో డీఎస్సీ గ్రూప్ వన్ పోస్టుల ఊసే ఎత్తలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే న్యాయపరమైన

2లో

### ప్రశాంత వాతావరణంలో

## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ

◆అధికారులు, సిబ్బంది ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 22 :** ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి భద్రతాపరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో డిఎస్పిలు, సిఐలతో పోలింగ్ రోజు,పోలింగ్ ముగిసిన తరువాత భద్రతాపరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .. ఎమ్మెల్సీ ఎన్నికల ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, సమస్యాత్మకమైన

2లో

## విద్యార్థులు లక్ష్యసాధనకు శ్రమించాలి

◆మంచి ఫలితాలు సాధించాలి

◆ప్రభుత్వ సౌకర్యాలను ఉపయోగించుకోవాలి

◆గురుకులంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు

◆జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**చురకలు విలేఖరి,మెట్ పల్లి, ఫిబ్రవరి, 22 :** పెద్దాపూర్ గురుకులంలో రాత్రికి కలెక్టర్ బస., విద్యార్థులతో కలిసి భోజనం వసతుల కల్పన పై ఆరా..సమస్యలుంటే నిర్భయంగా చెప్పాలని సూచన.. విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా లక్ష్యసాధనకు కటోరంగ శ్రమించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. కష్టపడి చదవడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చునీ, తద్వారా పెద్ద ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు.జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ బస చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులు బోధించిన పాఠాలను కలెక్టర్ శ్రద్ధగా విన్నారు. విద్యార్థుల పనితీరును గమనించి ఉపాధ్యాయులను అభినందించారు. దీంతోపాటు నిద్రించే సమయంలో విద్యార్థులతోనూ మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల స్టడీ అవర్స్ ను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, మెనూ తదితర వివరాలను

2లో

## కేటీఆర్....నోరు హద్దులో ఉంచి మాట్లాడు

**మొదటి పేజీ తరువాయి...**పాలనపై ఎవరేం చేశారో? గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీల వారీగా లెక్కలతో వివరించేందుకు సిద్ధంగా ఉన్నాం. అంతేకాదు 6 గ్యారంటీలతో కాంగ్రెస్ చేసిన మోసాలను, అవినీతి, అక్రమాలను, 15 శాతం కమీషన్ వివరాలపైనా బహిరంగ చర్చకు సిద్ధం. సీఎంకు దమ్ముంటే చర్చ జరపాలి.మరోవైపు ఎస్ఎల్ బీసీ సొరంగం పైకప్పు కూలిన దుర్ఘటనపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు వెంటనే మెరుగైన సాయం అందించాలని కోరారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలని కోరారు.

## కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని....

**మొదటి పేజీ తరువాయి...**చిక్కులను తొలగించి 56 వేల ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యంగా సింగరేణిలో చాలా సంవత్సరాలుగా పెయింటింగ్ లో ఉన్న క్లారికల్ ఉద్యోగ అవకాశాలను కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పులు అదనంగా వాటికి సంబంధించిన వడ్డీ 67 వేల కోట్లు చెల్లింపు జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ అప్పులతో పాటు ఇచ్చిన మాట ప్రకారం హామీలు నెరవేర్చడం జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు వెనుకాడడం లేదని పేర్కొన్నారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు ఎన్ని బొబ్బలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బెదిరేది లేదని అన్నారు. రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో తెలంగాణ అభివృద్ధికి పథకం వేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో వైనాల రాజు, బర్ల శ్రీనివాస్ ఆరేళ్ళి కొమురయ్య, తులసి రామ్ గౌడ్, రంగు సత్యం, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో....

**మొదటి పేజీ తరువాయి...**పోలింగ్ కేంద్రాలను సందర్శించి నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల సమయంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకం అని పోలింగ్ ప్రక్రియ సజావుగా, నిష్పక్షపాతంగా సాగేందుకు వారు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అదికారులను ఎస్పీ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద శాంతి భద్రతలను కాపాడడం, ఎన్నికల నియమావళి పాటించబడేలా చూడడం, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిరోధించడం వంటి బాధ్యతలు పోలీస్ అధికారులపై ఉంటుందన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే శాసన మండలి ఎన్నికల ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందని, ఇతర శాఖలతో సమన్వయంతో చేసుకుంటూ విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల పోలింగ్ కి సంబందించి 71 పోలింగ్ కేంద్రలో 36,423 మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకుంటారని పోలింగ్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి పూర్తి అయేంత వరకు పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను పటిష్టమైన ఎస్కార్ట్ తో స్ట్రాంగ్ రూమ్ లకు తరలించవలసి ఉంటుందన్నారు. జిల్లా ప్రజలు మరియు ఓటర్లు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ భీమ్ రావు ,డిఎస్పిలు రఘు చందర్, రాములు సిఐలు రాంనరసింహారెడ్డి, వేణుగోపాల్, కృష్ణారెడ్డి, రవి, నిరంజన్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా బిటీఎఫ్ కమిటీ రద్దు

**-కొమ్ము రమేష్ రాష్ట్ర అధ్యక్షులు**

**చురకలు విలేఖరి,జగిత్యాల, ఫిబ్రవరి, 22 :** ఈరోజు జగిత్యాల జిల్లా బహుజన టీచర్స్ ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం లింగంపల్లి లచ్చయ్య రాష్ట్ర కార్యదర్శి అధ్యక్షతన స్థానిక పురాతన పాఠశాల ఆవరణలో సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశానికి రాష్ట్ర ముఖ్య అతిధులు కొమ్ము రమేష్ రాష్ట్ర అధ్యక్షులు, మందుల సైదులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర గౌరవ సలహాదారులు బొల్లారం రాజయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మిడి సుధీర్, బెజగం రమేష్, మానుపాటి రాజయ్య, మరియు రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి రవీందర్ గార్లు పాల్గొని సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సి అభ్యర్థి వై అశోక్ కుమార్ కు సంఘం పక్షాన సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తున్నట్లు ప్రకటించడమైనది. అదేవిధంగా గతంలో పనిచేసిన జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంఘ నియమావళిలో పనిచేయందున జగిత్యాల జిల్లా అధ్యక్షులు దుమాల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల ప్రభాకర్ ను సంఘం నుండి సస్పెండ్ చేస్తున్నట్లు రాష్ట్ర కమిటీ ఏకాభిప్రాయ నిర్ణయం మేరకు ప్రకటించడమైనది. కనుక ఈ రోజు నుండి జగిత్యాల జిల్లాలో బి టి ఎఫ్ కమిటీ అనేది పూర్తిగా రద్దు చేయబడిందని నూతన కమిటీ ఎన్నుకునేంతవరకు ఎవరికీ ఏలాంటి బాధ్యతలు లేవని పత్రికా ముఖంగా ప్రకటించారు .ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం తిరిగి జగిత్యాల జిల్లా బిటిఎఫ్ నూతన కమిటీని ఎన్నుకుంటామని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్ పత్రికా ప్రకటనలలో తెలిపారు.

### నిరుద్యోగ సమస్యను పారద్రోలిన

# ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది

**-పట్టభద్రుల సమస్యల పరిష్కరించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది**

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఫిబ్రవరి 22 :** నగరంలోని జ్యోతినగర్లో ఓ ప్రైవేట్ పాఠశాలలో ప్రైవేట్ ఉపాధ్యాయులు లెక్చరర్ ల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాక ముందు పది సంవత్సరాలుగా నిలిచిపోయిన ఉద్యోగాల భర్తీ ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వేగవంతం చేసి ఒక్క సంవత్సరంలోనే యాభై అయిదు వేల ఉద్యోగాలు కల్పించి భవిష్యతులో ఇంకా లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న చిత్తశుద్ధితో పని చేస్తున్న ప్రభుత్వాన్ని పట్టభద్రులు ఆశీర్వదించాల్సిందిగా మంత్రి శ్రీధర్ బాబు కోరారు. విశ్వవిద్యాలయాల విషయంలో కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ద్వారా ఏకపక్షంగా రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా నిర్ణయాలను తీసుకోవడాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యేతిరేకిస్తుందని అన్నారు.అనంతరం అలకాపురిలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల సమావేశంలో శ్రీధర్ బాబు పాల్గొన్నారు.ఈ సమావేశాలలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్ శ్రవణ్ నాయక్,తిరుపతి,దాచవరం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం సందర్భంగా అన్ని సౌకర్యాలు కల్పించాలి

**◆జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 22 :** వచ్చే నెల 2 నుండి రంజాన్ మాసం ప్రారంభమవుతున్న దృశ్య జిల్లాలోని మసీదులు, ఈద్గాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసం ఏర్పాట్లపై ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులతో కలెక్టర్ శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ముస్లిములు సామూహిక నమాజ్ చేసే ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మసీదులో టెంట్ల ఏర్పాటు, తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు. మసీదుల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, దోమల సమస్య రాకుండా ఫాగింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణకు ఒక నోడల్ అధికారిని నియమించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. రంజాన్ పర్వదినం నేపథ్యంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని,వీధిలైట్లు మరమ్మతులు ఉన్నచోట కొత్తవి అమర్చాలని మున్సిపల్ కమిషనర్లకు కలెక్టర్ సూచించారు. ప్రార్థన ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. నగరంలో రద్దీ ఎక్కువగా ఉండే చోట ఉన్న ప్రార్థనా మందిరాల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ఏసీపీకి సూచించారు.మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి మాట్లాడుతూ అన్ని మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్యం నిర్వహణకు జవాన్లను నియమిస్తామని తెలిపారు. రంజాన్ మాసంలో తాత్కాలిక స్టాళ్లు, దుకాణాలు ఏర్పాటు చేస్తే మున్సిపల్ అనుమతి తీసుకోవాలని కోరారు. తద్వారా అక్కడ సౌకర్యాలు కల్పించేలా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్, మున్సిపల్, ట్రాఫిక్, పోలీస్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధనకు శ్రమించాలి

**మొదటి పేజీ తరువాయి...**

పాఠశాల ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్ కొనసాగుతున్న గదులను సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకొని వారి సామర్థ్యాన్ని వ్పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఇతర వసతులను పరిశీలించారు. అన్ని తరగతి గదులను, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పర్యవేక్షించారు. స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గురుకులాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. గురుకులంలో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. భోజనం



విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని శుచి, శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. వంటకు నాణ్యమైన సరుకులను వాడాలని, పిల్లల భోజనం విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు విద్యార్థులతో కలిసి పాఠశాలలోనే కలెక్టర్ నిద్రించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు.



# ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా జనహితం ప్రచారం

చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఫిబ్రవరి 22 : ఫిబ్రవరి 27 న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ బిడ్డ, ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా,అమ్మక్కపేట, తిమ్మాపూర్,ఇబ్రహీంపట్నం గ్రామాల్లోని పట్టభద్రులను కలిసి జనహితం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు న్యాయవాది జె.డి.సుమన్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలు కార్పొరేట్ శక్తులకు సామాన్యునికి మధ్యన జరుగు



తున్నాయని అన్నారు. పట్టభద్రులు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అన్నీ విధాలుగా సరైన అభ్యర్థి అయినా ప్రొఫెసర్ ప్రసన్న హరి కృష్ణకు మొదటి ప్రాధాన్యత ఓటేసి మద్దతుగా నిలవాలన్నారు.ప్రసన్న హరికృష్ణ ఉస్మానియా యూనివర్సిటీలో చదువుతున్నప్పటి నుండి అన్యాయాలను ప్రశ్నించే వాడని,లక్షలాది మంది విద్యార్థులకు గైడెన్స్ ఇస్తూ పేద మధ్యతరగతి విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించారని గుర్తు చేసారు.మండలిలో విద్యార్థి, నిరుద్యోగుల గొంతుకగా ప్రసన్న హరికృష్ణ ఉంటదని మిగితా అభ్యర్థులు కేవలం వాళ్ళ రాజకీయ,వ్యాపార ప్రయోజనాల కోసం మాత్రమే ఈ ఎన్నికల్లో నిలబడ్డారని అన్నారు.ఈ కార్యక్రమంలో నేమురి నరేష్,నవ్వోలు రాజేందర్,రఘు, మహిపాల్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించాలి

## -ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి నాయిని రాజేందర్ రెడ్డి

చురకలు విలేకరి, కోరుట్ల, ఫిబ్రవరి 22 : పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థి డా.వి.నరేందర్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో 56వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, అన్ని వర్గాల సంక్షేమమే



ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నరేందర్‌రెడ్డి వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన ద వ్యక్తి అని, ఆయన ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటారని, రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయనకు పూర్తి మద్దతు తెలుపాలని కోరారు. గతంలో ప్రతిపక్షంలో ఉండి కూడా ప్రశ్నించే గొంతుక టి.జీవన్ రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించామని, రాబోయే ఎన్నికల్లో నరేందర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. నరేందర్‌రెడ్డి అంచలంచెలుగా ఎదిగి ఆంధ్ర కళాశాలలు తెలంగాణకు రాకుండా అల్ఫోర్స్ కళాశాలలను రాష్ట్రంలో విస్తరించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, ఎంతో మంది పట్టభద్రులకు ఉపాధి కల్పించారన్నారు. కోరుట్ల, మెట్పల్లి మున్సిపాలిటీల్లో సుమారు 3900 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని, ప్రతి మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ అభ్యర్థి డా. వి. నరేందర్ రెడ్డికి వచ్చేలా కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఫిబ్రవరి 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డా.వి.నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ. నాయకులు వసీం, సోగ్రాబి, మచ్చ కవిత, ఖయ్యూం, సత్యనారాయణ, రంజిత్ గుప్తా, శీలం వేణుగోపాల్, అన్నం అనిల్, ప్రభాకర్, నాగభూషణం, లింగం, రమేష్, కృష్ణాప్రసాద్, వెంకటస్వామి, రిజ్వాన్, విజయ్, పాప, చంద్రశేఖర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోపే 56 వేల ఉద్యోగాల భర్తీ



చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 22 : అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర లోపే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ కి మద్దతుగా పార్టీ నాయకులు, విద్యావేత్తలు ఇంటింటా ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగుల నైపుణ్యాన్ని పెంచే విధంగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రారంభించామని పేర్కొన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి నరేందర్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలని తెలిపారు.పట్టభద్రులు నరేందర్ రెడ్డి 2 నెంబరు పైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.పట్టణంతో పాటు మండలం లోని ప్రతి ఓటర్ కు విద్యావంతులు, ఉద్యోగుల కోసం కాం గ్రెస్ ప్రభుత్వం నిరంతరం పాటుపడు తుందని ప్రతి ఓటర్‌ను కలిసి పట్ట భద్రులను పట్ట భద్రుల మద్దతు కోరాల న్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి, ఎద్దండి దివాకర్,దాసరి గంగాధర్, కడ కుంట్ల నరేష్,షాకీర్,కట్ల నర్సయ్య, రాకేష్,రాంకి,రాజేష్, వినోద్ పాల్గొన్నారు.

## పేదింటి అమ్మాయి పెళ్లికి విశ్వబ్రాహ్మణ సంఘం ఆర్థిక సహాయం



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 22 : రామగిరి మండలం బేగంపేటకు చెందిన భద్రయ్య కూతురు వివాహానికి మండల విశ్వబ్రాహ్మణ ఐక్యసంఘం ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సహాయం అందించారు. రత్నాపూర్ సంఘం నుండి 50 కేజీల బియ్యం, లద్నాపూర్ సంఘం నుండి 15 కేజీల నూనె, నాగేపల్లి సంఘం నుండి 500 రూపాయలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్కవరం శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి లక్కపురం శ్రీనివాస్ చారి, కోశాధికారి లెక్క పురం రమేష్, రత్నాపూర్ సంఘం అధ్యక్షులు కలికోట జనార్దన్ చారి, ప్రధాన కార్యదర్శి కలికోట భూమయ్య చారి, కోశాధికారి రామగిరి రాజు, ముఖ్య సలహాదారుడు కలికోట బ్రహ్మం చారి, తదితరులు పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి



చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,ఫిబ్రవరి 22 : పట్టణంలోని భారతరత్న స్వతంత్ర సమరయోధులు ప్రథమ విద్యాశాఖ మంత్రి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి కాంగ్రెస్ భవన్ జువాడి నర్సింగ్ రావు నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గం పట్టభద్రుల ఎన్నికల ఇంచార్జ్ వరంగల్ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,కోరుట్ల నియోజకవర్గం ఎన్నికల కోఆర్డినేటర్ భాస వేణు యాదవ్, టిపిసిసి కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ ఎండి అవేజ్,పట్టణ అధ్యక్షులు జట్టిలింగం,మండల అధ్యక్షులు అంజిరెడ్డి,ఏర్రోల హనుమాన్లు యాదవ్,మార్గం గంగాధర్,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు వెంట ప్రణయ్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు విజయ్ పటేల్ మాజీ జెడ్పిటిసి సభ్యులు ఆకుల లింగారెడ్డి,7th ఇన్చార్జి అబ్దుల్ జాకీర్,రాజేశ్వర్ గౌడ్,ఎదురి హరిత,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మార్గం గంగాధర్,అబ్దుల్ షకీల్, జజాల రాజగోపాల్,బత్తుల భరత్,సురేష్,జెట్టి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా క్రీడా సాంస్కృతిక దినోత్సవం






చురకలు విలేకరి, బీర్ పూర్ ఫిబ్రవరి 22 : బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం క్రీడా సాంస్కృతిక దినోత్సవ వేడుకలు మరియు ద్వితీయ సంవత్సర విద్యార్థులకై వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వివిధ క్రీడాంశాల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ధర్మపురి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శైలజ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఇట్టి బహుమతులు స్థానిక చిర్నేని శ్రీనివాస్ వారి తండ్రి నారాయణ స్మారకార్థం విరాళంగా ఇవ్వడం జరిగింది.ఇదే కార్యక్రమంలో మలబార్ గోల్డ్ వారు బాలిక విద్యను ప్రోత్సహించుట కొరకై కళాశాలలో చదువుతున్న 28 మంది విద్యార్థినులకు స్కాలర్షిప్స్ అందజేయడం జరిగింది. వారి ప్రతినిధులుగా సంజయ్, విక్కీ పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ,అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.

## జిల్లా బిటిఎస్ కమిటి రద్దు

చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 22 : జగిత్యాల జిల్లా బహుజన టీచర్స్ ఫెడరేషన్ కమిటీని రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము రమేష్ ప్రకటించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వై.అశోక్ కుమార్ కు బిటిఎస్ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నదన్నారు. జగిత్యాల జిల్లా బిటిఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంఘం నియామళిలో పని చేయకపోవడంతో జిల్లా అధ్యక్షుడు దుమాల శంకర్, ప్రధాన కార్యదర్శి మద్దెల ప్రభాకర్లను సంఘం నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైదులు, రాజయ్య, సుధీర్, రమేష్, రాజయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితేనే విద్యార్థులకు గుర్తింపు

**-తెలంగాణ హైకోర్టు జస్టిస్ పుల్ల కార్తీక్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 22 :** కష్టపడి చదివితేనే విద్యార్థులకు గుర్తింపు లభిస్తుందని తెలంగాణ హైకోర్టు జస్టిస్ పుల్ల కార్తీక్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ఆకెఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో క్రీడా, సాంస్కృతిక దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాసుగంటి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కళాశాలలోని వివిధ గ్రూపుల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు రూ. 2.50లక్షల నగదు పురస్కారాలను విద్యార్థులకు జస్టిస్ పుల్ల కార్తీక్ చేతుల మీదుగా




అందించారు. అనంతరం జస్టిస్ పుల్ల కార్తీక్ మాట్లాడుతూ కష్టపడి చదివితేనే విద్యార్థులకు గుర్తింపు లభిస్తుందని, తాను ఈ కళాశాల పూర్వ విద్యార్థిగా కళాశాల కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా నన్నారు. విద్యాభివృద్ధికి సహకరిస్తున్న కాసుగంటి కుటుంబానికి, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాసుగంటి లక్ష్మణ్ కుమార్ ను అభినందించారు. ప్రతి విద్యార్థి కష్ట పడి చవిదితేనే వృద్ధిలోకి రాగలరన్నారు. తాను ఈ స్థాయికి రాగలిగనంటే అధ్యాపక బృందం కృషినేనన్నారు. అనంతరం న్యాయవాది కాసుగంటి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల ప్రాంతంలో విద్యాభివృద్ధికి పాటుపడడమే తమ కుటుంబం ప్రధాన ధ్యేయమన్నారు. కళాశాల అభివృద్ధి కోసం కాసుగంటి నారాయణరావు అందించిన 32 ఎకరాల భూమి ఆక్రమణకు గురి కాకుండా కాపాడటంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం అందిస్తు న్న సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.ఏ. అశోక్, జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి నారాయణ. రెడ్ క్రాస్ సోసైటి సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్ళు,ఎన్సిసి కళాశాల అధికారి రాజు, అధ్యాపకులు, న్యాయవాదులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నవారిని విస్మరించే కారుణ్య ఉద్యోగులు జాగ్రత్త

**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 22 :**

కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న అనారోగ్య కారుణ్య నియామక పథకం కింద నియామకమైన కారుణ్య నియామక ఉద్యోగులైన కొడుకులు ,కూతుర్లు అనారోగ్య కారుణ్య నియామక పథకం రూల్స్ ప్రకారం సస్పెన్షన్ లేదా ఆ ఉద్యోగం నుంచి తొలగించ బడుతారని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ హితవు పలికారు. శనివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం లో జిల్లాలోని కథలాపూర్, జగిత్యాల మండలాలకు చెందిన ఇద్దరు అనారోగ్య కారుణ్య నియామక ఉద్యోగులు వారి తల్లిదండ్రులను పోషించక పోవడంతో ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై ఆ ఉద్యోగులను పిలిపించిన హరి ఆశోక్ కుమార్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కౌన్సెలింగ్ కేంద్రంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. వారికి అనారోగ్య కారుణ్య నియామక పథకం రూల్స్ పై, వయోవృద్ధుల చట్టంపై అవగాహన కల్పించారు. కౌన్సెలింగ్ కు స్పందించిన ఆ ఉద్యోగులు స్టాంపు పేపర్ పై తమ తల్లిదండ్రులను ఏ



లోటు లేకుండా చూసుకుంటామని ఒప్పంద పత్రం రాసిచ్చారు. ఆ తల్లిదండ్రులు హరి ఆశోక్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కౌన్సెలింగ్ లో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కౌన్సెలింగ్ ప్రతినిధులు పబ్బా శివానందం,జీ.రాజ్ మోహన్,వెల్ముల ప్రకాష్ రావు, పి.హన్మంత్ రెడ్డి లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**-వీర్నపల్లి మండలంలో పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించిన వెంకట్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 22 :** ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వీర్నపల్లి మండల కేంద్రంలో పట్టబద్రులను స్వయంగా కలిసి ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నేవూరి వెంకట్ రెడ్డి ఓట్లను అభ్యర్థించారు. వీర్నపల్లి మండల కేంద్రంలో శనివారం నేవూరి వెంకట్రెడ్డి వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో స్వయంగా కలిసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూటుకూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నేవూరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు



చేస్తున్నారని ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు. ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల కాలంలోనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అన్నారు. రాష్ట్రంలో జీరో బడ్జెట్ ఉన్నప్పటికీ అభివృద్ధి ఒకవైపు సంక్షేమం మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూత శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నేవూరి రవీందర్ రెడ్డి బండారి బాల్రెడ్డి,ఎఏంసి చైర్మన్ భుక్యా రాములు నాయక్,వైస్ ప్రెసిడెంట్ లింకేల లక్ష్మణ్,సేవాదళ్ మండల అధ్యక్షులు లక్కం బాబు,మాజీ సర్పంచ్ పార్టీ దినాకర్ కాంతయ్య , లింకెల రాజు, రవిముదిరాజ్,తిరుపతి రాకేష్ గౌడ్ , డైరెక్టర్లు మదన్ లాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దయ్యాల మల్లయ్య యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



## సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు స్ఫూర్తివంతం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 22 :** సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు స్ఫూర్తివంతమని మండల ప్రత్యేకాధికారి కిషన్ అన్నారు. శనివారం మెట్పల్లి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా భోగ్ భండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి కిషన్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు స్ఫూర్తివంతమని, ఆయన పశు బలి, జీవ హింసను వ్యతిరేకించారని, ఆయన బోధనలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో మహేశ్వర్రెడ్డి, ఎస్ఐ రాజు నాయక్, ఉత్సవ కమిటి చైర్మన్ జరుపుల రవి నాయక్, గౌరవ అధ్యక్షుడు రాయల్ నాయక్, టిజియుఎస్ అధ్యక్షుడు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్, ప్రభాకర్, రమేష్, బిక్యా నాయక్, సుధాకర్ నాయక్, అమ్బల్లాల్ తదితరులుపాల్గొన్నారు.

## తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 22 :** పట్టణ ప్రజలు మున్సిపల్ వాహనానికి తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ అన్నారు. శనివారం పట్టణంలోని 19 వవార్డులో తడి, పోడి చెత్త, హనికరమైన చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించి, తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ టి.మోహన్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే ప్రారంభమైందని, ప్రజలందరు మెట్పల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో చేపట్టే పారిశుద్ధ్య పనులకు ఫీడ్ బ్యాక్ ద్వారా తమ అభిప్రాయాలను ఇవ్వాలని కోరారు. పట్టణంలో పారిశుద్ధ్యం, పరిశుభ్రత, స్వచ్ఛత కోసం మున్సిపల్ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**చురకలు విలేకరి బీర్ పూర్ ఫిబ్రవరి 22 :** బీర్ పూర్ మండలం కొల్వాయి గ్రామానికి చెందిన సల్ల అంజన్న. మంగళవారం గుండెపోటు తో మృతి చెందాడు.. అంజన్న ది నిరుపేద కుటుంబం. అంజన్న కు ఇల్లు తప్ప గుంట భూమి లేదు. ఈ నిరుపేద కుటుంబానికి దాతల సహకారంతో 103000/- అక్షరాల ఒక్క లక్ష మూడు వేల రూపాయలు. దాతలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈరోజు ఆ కుటుంబానికి పై నగదు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్వాయి యాదవ సంఘం నాయకులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చుక్కల్లో నిషా

- ముస్తాబాద్ మండలంలోని పల్లెల్లో జోరుగా నడుస్తున్న బెల్టు దుకాణాలు
- బెల్టుషాపులలో జోరుగా దోపిడీలు



**చురకలు విలేకరి,ముస్తాబాద్, ఫిబ్రవరి 22 :** బావమరిది: బావ.. ఎన్ని రోజులైంది మా ఊరు కొచ్చి పద పద నీకు మంచి పార్టీ ఇవ్వాలి బావ: ఈ టైంలో (రాత్రి 11:00 గంటలు) ఎక్కడికి వెళ్తాంలే బామ్మర్ది.. అయినా ఈ పల్లెటూర్లో చుక్క దొరకదుగా.. బావమరిది: ఎంత మాటన్నావ్ బావ..మా ఊళ్లోనూ బెల్ట్ షాపు పెట్టారు.. ఎప్పుడంటే అప్పుడు మందేమందు.. కాకపోతే క్వాటర్ కు రూ.30 ఎక్కువ.బావ: పల్లెల్లోనే కాదు బామ్మర్ది.. మేముండే మండలంలోనూ క్వాటర్ రూ 10 నుంచి రూ 20 ఎక్కువ గుంజుతున్నారు. మండలంలో ఎక్కడ చూసిన ఇదే తంతు.అధికారులు కూడా మామూలు పుచ్చుకొని మత్తుగా జోగుతున్నారు అని స్థానికులు చర్చించుకుంటున్నారు. అయినా బామ్మర్ది మీ ఊళ్లో తాగడానికి నీళ్లు ఉండవు గాని..మందు బలే దొరుకుతుంది రా..బావమరిది: అవును బావా.. మద్యం సిండికేట్ వాళ్ళు.. మజాకా.. ఆ మందుతోనే లక్షలు బొక్కేస్తున్నారు.. ఇక వెళ్లి నాలుగు చుక్కలు గొంతులు పోసుకుందాం పద ముస్తాబాద్ మండలం లోని మద్యం దుకాణాల యజమానులు సిండికేట్ గా మారి తమ హవా కొనసాగిస్తున్నారు. అధికార పార్టీ నేతలు,సంబంధిత అధికారుల అండ దండలతో ఇస్తాను సారంగా బెల్టు షాపులు నిర్వహిస్తు న్నారని స్థానికులు చర్చించుకుంటు న్నారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందంగా ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా మద్యం విక్రయాలు జరుపుతున్నారు.పట్టణ ప్రాంతంలో క్వాటర్ బాటిల్ కు రూ 10 నుంచి రూ 20 రూపాయల వరకు, గ్రామీణ ప్రాంతాల్లో క్వాటర్కు రూ 35 చొప్పున పెంచి అమ్మకాలు సాగిస్తున్నారు. రేయ్ బావలు అనే తేడా లేకుండా ఈ మద్యం అమ్మకాల దంద నడుస్తోంది. ఇలా బెల్టు షాపులు నిర్వహిస్తూ..రోజుకు లక్షల్లో సంపాదనలు జరుగుతున్నాయి.దీంతో బెల్ట్షాపుల నిర్వాహకుల వ్యవహారం మూడు ఫుల్లులు,ఆరు క్వార్టర్లుగా మారింది. ఫలితంగా బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. బెల్ట్షాపుల నిర్వాహకుల నుంచి అధికారులు,సిబ్బంది నెలవారీ మామూళ్ళు తీసుకుం టున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి. అధికారులు బెల్ట్ షాపులకు ముకుతాడు వేస్తారా లేదా తామే ముకుతాడు వేసుకుని చోద్యం చూస్తూ ఉంటారా అని జనం గుసగుసలాడుకుంటున్నారు.

# బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 22 :**

భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డికి మరియు టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య గారికి మద్దతుగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించిన కార్యకర్తలు నాయకులు ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ మరియు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి మరియు కొమురయ్య గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించ గలరని కోరారు పట్టభద్రుల బంగారు భవిష్యత్తుకు భరోసా ఉద్యోగ భద్రత నిరుద్యోగ నిర్మూలనకు మొదటి ప్రాధాన్యత సంక్షేమ మరియు భద్రతకు పెద్దపీట ఉపాధ్యాయుల సంక్షేమ ఉద్యోగుల హక్కులకై పోరాటం సమస్యల పరిష్కారానికి GO 317 బాధితులకు న్యాయం జరిగేలా పోరాటం మరియు న్యాయవాదుల సంక్షేమానికి కృషి అభ్యున్నతికి ప్రోత్సాహం జరిగేలా భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని మండల అధ్యక్షుడు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు చందుపట్ల లక్ష్మారెడ్డి బందారపు లక్ష్మారెడ్డి కోనేటి సాయిలు బోడవాత్ రవి దాసరి గణేష్ నందిని నరేష్ దారావత్ రవి వంగల రాజు బొమ్మాడి స్వామి కృష్ణ హరి జితేందర్ దయాకర్ ప్రదీప్ రెడ్డి శరత్ రెడ్డి రొడ్డ మహేష్ రేపాక రామచంద్రం కమ్మరి ఆంజనేయులు ఉడుగుల యాదగిరి శ్రీనివాస్ రెడ్డి ప్రకాష్ ప్రదీప్ రెడ్డి కిషన్ రెడ్డి ప్రశాంత్ దయాకర్ మహేష్ మల్లన్న నవీన్ గణేష్ రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూరియా కొరత సృష్టిస్తున్న డీలర్లపై చర్యలు తీసుకోవాలి

**-రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి**




**చురకలు విలేఖరి,కరీంనగర్ ఫిబ్రవరి 22 :** జిల్లాలో ఫర్టిలైజర్ డీలర్లు కావాలని కృత్రిమ యూరియా కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ పొటాష్ కొంటేనే యూరియా ఇస్తామని అంటున్న డీలర్లపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ డిమాండ్ చేశారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని పిఎసిఎస్ సోసైటి వద్ద కార్యకర్తలు రైతులతో సమావేశం జరిగింది.ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంపత్ మాట్లాడుతూ గత 20 రోజులుగా జిల్లాలోని ఫర్టిలైజర్ యూరియా డీలర్లు తమ గోదాములలో యూరియాను నిర్వహించుకొని యూరియా కోరుతుందని కంపెనీలు సరిపడా సరిపడా చేయట్లేదని ప్రచారం చేసి ఎక్కువ ధరకు యూనియన్ అమ్ముతున్నారని అన్నారు దీనిపైన వెంటనే జిల్లా కలెక్టర్ గారు స్పందించి విజిలెన్స్ అధికారుల ద్వారా వ్యవసాయ అధికారులతో యూరియా డీలర్ల గోదాము తనిఖీ చేసి అక్రమంగా నిలువ చేసిన యూరియా బత్తాలను బయటకు తీసి రైతులకు అందుబాటులో ఉంచాలని అన్నారు. దుకాణంలో పోటాస్ కొంటేనే యూరియా ఇస్తామని కండిషన్ తో దుకాణదారులు రైతులను నిట్ట నిలువున్న దోచుకుంటున్నారని అన్నారు. పొలాలు వేసి నెల నుంచి నెల 15 రోజులు కావస్తున్న తరుణంలో వారికి అందరూ కలుపు చేసి ఎరువులు చల్లుదామని సమయంలో వ్యాపారవేత్తలు కావాలనే ఎక్కువ ధరకు అమ్ముకోవడానికిఈ విధమైన ప్రచారానికి తెరలేపారని అన్నారు. దీంతో రైతులు ఊర్లోకి యూరియా లోడ్ రాంగానే వందలాదిగా సొసైటీల దగ్గర ప్రైవేట్ ఫర్టిలైజర్ దుకాణాల దగ్గర గంటల తరబడి లైన్లో కట్టి యూరియాతోపాటు అవసరం లేకున్నా ఇతర రసాయన మందులను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎప్పటికైనా దీనిపైన జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకోకుంటే రైతులందరికీ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ మాతంగి శంకర్ కమిటీ సభ్యులు చిలుకూరి బాలయ్య,మాధన వీరయ్య ,కాల్వ సురేష్, కసాడి పవన్,వి కూమార్, మాతంగి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ దేవాలయ మొదటి వార్షికోత్సవం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట పిబ్రవరి 22 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం గ్రామంలో హనుమాన్ ఆలయ మొదటి వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గణపతి హెూమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు పాల్గొని స్వామివారికి మంగళహారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నర్సయ్య, ఆలయ కమిటీ మాజీ అద్యక్షులు నర్సయ్య, నిమ్మ నారాయణ రెడ్డి, మల్లారెడ్డి, మోతే నర్సింహా రెడ్డి , బోమ్మడ రాజయ్య , గోవర్దన్ గౌడ్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి, కమాన్ పూర్ ఫిబ్రవరి 22 :** మంథని పట్టణంలోని కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థి ఎండి సిరాజ్ హుస్సేన్ ను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హైదరాబాదులో అభినందించారు.68వ నేషనల్ స్కూల్ గేమ్స్ టెన్నిస్ లో అండర్ 17 విభాగంలో రాణించిన ఎండి సిరాజ్ హుస్సేన్ ను మంత్రి అభినందించారు. 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ మహారాష్ట్రలోని ఔరంగాబాద్ లో జరగగా సిరాజ్ హుస్సేన్ రాణించి పత కం గెలుపు పొందారు. దీంతో మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే శక్తి స్వరూప్ సాత్వికులను సైతం అభినందించారు. చదువుతోపాటు క్రీడల్లో మరింత రాణించాలని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

## యూరియా కొరతను వెంటనే పరిష్కరించాలి



**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 22 :** కరీంనగర్ జిల్లా వీణవంక చల్లూరు గ్రామంలో శనివారం యూరియా కోసం రైతులు క్యూ లైన్ లో నిలుచున్న పద్ధతి గత సమైక్యాంధ్ర పాలనను గుర్తుచేసింది. రైతుల పాలిట శాపంగా తెలంగాణ ప్రభుత్వం మారింది. రైతులను అడుగడుగునా ఇబ్బందులకు గురిచేస్తుంది. గత పది సంవత్సరాలలో ఎన్నడు ఇలాంటి పరిస్థితి రాలేదని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు యూరియాను అందుబాటులోకి తేవాలని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ప్రభుత్వం డిమాండ్ చేశారు.

# ఇటుక బట్టీలకు ఉచితంగా ఎన్టీపీసీ యాష్

**-లోడింగ్ ఖర్చులు మాత్రమే చెల్లిస్తున్నాం**
**-ఇటుక బట్టీల నిర్వాహకులు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 22 :** పెద్దపల్లి జిల్లాలో ఇటుక బటీలకు ఎన్టీపీసీ యాజమాన్యం యాష్ ఉచితంగానే అందిస్తోందని పెద్దపల్లి ప్రాంత ఇటుక బట్టీల యాజమాన్య సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. జిల్లా కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎంఎస్ఎం ద్వారా 114 యూనిట్ల యాష్ ఉచితంగా ఇటుకబట్టీలకు ఇచ్చేందుకు ఎన్టీపీసీ యాజమాన్యం అంగీకరించడం తో యాష్ వాడుతున్నామని పేర్కొన్నారు. బట్టీలకు తరలించే యాష్ వాహనాల్లో లోడింగ్ కోసం ఖర్చులు మాత్రమే తాము చెల్లిస్తున్నామని చెప్పారు. బూడిద చెరువు వద్దకు వాహనాలు వెళ్ళడానికి రోడ్లు, వాటర్ క్యూరింగ్, లోడింగ్ తదితర ఖర్చుల కోసం మాత్రమే తాము డబ్బులు చెల్లిస్తున్నామని, ఎలాంటి అవినీతి అక్రమాలు జరగడం లేదని చెప్పారు. రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ బటీలకు ఉచితంగా యాష్ ఇవ్వాలని అనేక సార్లు ప్రభుత్వం ద్వారా ఎన్టీపీసీ యాజమాన్యంపై తెచ్చిన ఒత్తిడి ఫలితంగా మాకు మేలు జరిగిందని అన్నారు. ఉచితంగా యాష్ తీసుకెళ్లేందుకు ఎన్టీపీసీ యాజమాన్యాన్ని ఒప్పించి అనుమతి ఇప్పించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కు బట్టీల యజమానులు కృతజ్ఞతలు తెలిపారు. బట్టీలకు సరఫరా అయ్యే యాష్ కు ఎవరూ తమవద్ద అక్రమంగా వసూల్ చేయడం లేదన్నారు. తమకు ఉచితంగా యాష్ అందిస్తున్న ఎన్టీపీసీ యాజమాన్యానికి, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, సిద్దయ్య, కొండయ్య, లక్ష్మన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఓ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు బడ్జెట్ సిఫార్సులు



**చురకలు ప్రతినిధి కమాన్ ఫోర్ ఫిబ్రవరి 22 :** స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (ఎస్ ఐ ఓ) పెద్దపల్లి జిల్లా ప్రతినిధుల బృందం, జిల్లా కార్యదర్శి షోయబ్ ఉల్లాఖాన్ నేతృత్వంలో పెద్దపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావును శనివారం మర్యాద పూర్వకంగా కలిసారు. 2025-26 తెలంగాణ బడ్జెట్‌లో విద్య, యువజన సంక్షేమానికి సంబంధించి పలు సిఫార్సులతో కూడిన పుస్తకాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. విద్య, ఉపాధి, విద్యార్థుల సంక్షేమం వంటి ప్రధాన సమస్యలను చర్చిస్తూ, ఈ సిఫార్సులను రాబోయే బడ్జెట్ అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని ఎమ్మెల్యేను కోరారు. విద్యా రంగానికి తగినంత నిధులు కేటాయించకపోవడం వల్ల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో లోపాలు, ఉపాధ్యాయుల కొరత, విద్యార్థుల డ్రాప్ ఔట్ శాతం పెరగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని ప్రతినిధుల బృందం తెలియజేసింది. 3 నుండి 5వ తరగతి విద్యార్థుల్లో కేవలం 18 శాతం మంది మాత్రమే రెండో తరగతి స్థాయి పాఠాన్ని చదవగలుగుతున్నారని, కేవలం 49 శాతం మంది మాత్రమే ప్రాథమిక గణిత ప్రశ్నలను పరిష్కరించగలుగుతున్నారని వివరించారు. ఈ లోటును తీర్చేందుకు కనీసం రాష్ట్ర బడ్జెట్‌లో 20 శాతం విద్యా రంగానికి కేటాయించాలని ఎస్ఐఓ సూచించింది. తెలంగాణలో యువ నిరుద్యోగ శాతం16.6 శాతంగా ఉండటం, జాతీయ సగటు 10.2శాతం కంటే ఎక్కువగా ఉండటాన్ని ప్రతినిధుల బృందం ఆందోళన వ్యక్తం చేసింది. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, మానసిక ఆరోగ్య సహాయం,స్టార్టప్, ఎంటర్‌ప్రెన్యూర్షిప్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ పాఠశాలల అభివృద్ధిపై కూడా ప్రతినిధుల బృందం చర్చించింది. మైనారిటీ విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందించేందుకు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, బోధన సిబ్బందిని నియమించడం, మరియు అధునాతన బోధనా పద్ధతుల ను ప్రవేశపెట్టడం అవసరమని వారు పేర్కొన్నారు. ఎస్ఐఓ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఖాజా అఫ్వాన్ మొహియుద్దీన్ మాట్లాడుతూ విద్య అనేది సమాజ అభివృద్ధికి మూలస్తంభమన్నారు. ఎస్ఐఓ విజ్ఞప్తిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు.

# పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ

**-కరీంనగర్ స్ట్రాంగ్ రూమ్ కు 15 జిల్లాల బ్యాలెట్ బాక్సులు**
**-వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 22 :** మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయితో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న 15 జిల్లాల్లోని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 15 జిల్లాల పరిధిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు బ్యాలెట్ బాక్స్ లో రిసెప్షన్ కేంద్రం కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఉంటుందని ఉన్నారు. అన్ని జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను కరీంనగర్ కి పంపించేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, భారీ పోలీసు బందోబస్తు మధ్య ఈ ప్రక్రియ జరగాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా పోలైన ఓట్ల బ్యాలెట్ బాక్సులను జిల్లా ఖజానా కార్యాలయంలో ఉంచాలని, కౌంటింగ్ రోజు ఉదయంలోగా ఆ బాక్సులను కరీంనగర్ లోని కౌంటింగ్ కేంద్రానికి తరలించాలని తెలిపారు. కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో రిసెప్షన్ సెంటర్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాల వారీగా, గ్రాడ్యుయేట్, టీచర్స్ వారీగా కౌంటర్లు ఉంటాయని బ్యాలెట్ బాక్సులు సంబంధిత కౌంటర్లలో సమర్పించాలని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ కి సీసీ కెమెరా, వెబ్ కాస్టింగ్ ఏర్పాటుకు ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ విధానంలో ఏవైనా సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ లోని ప్రత్యేక అధికారిని సంప్రదించాలని సూచించారు. పోలింగ్కు అవసరమైన మెటీరియల్ కరీంనగర్ నుండి పంపిస్తున్నామని, వాటిని వివిధ జిల్లాలోని ఎన్నికల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. అభ్యర్థులకు ఏవైనా అనుమతులు కావాలంటే వాటిని జారీ చేసే లేదా తిరస్కరించే అధికారం ఏఆర్ఓలకు ఉందని అన్నారు. పోలింగ్ సమయానికి 48 గంటల ముందు వరకు మాత్రమే ప్రచారాలకు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ మొదలు ఫలితాలు వెల్లడి వరకు ఏఆర్వోలు అందుబాటులో ఉంటూ ఎన్నికలను పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫోజ్ దేశాయ్ వీఆర్వో వెంకటేశ్వర్లు ఆర్డిఓ మహేశ్వర్ పాల్గొన్నారు.

## మల్కపేట నైన్త్ ప్యాకేజీ కాలువ ద్వారా నీరిచ్చి ఆదుకోండి

**-ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌ను కోరిన రైతులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 22 :** పంటలు ఎండిపోతున్నాయి మల్కపేట నైన్త్ ప్యాకేజీ కాలువ ద్వారా నీరిచ్చి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను బాకురుపల్లి తండా రైతులు శనివారం మొరపెట్టుకున్నారు రైతులు వినతి పత్రాన్ని సమర్పించారు. మల్కాపేట రిజర్వాయర్ లో సరిపడా నీళ్ల లేవని మిడ్ మానేరు నుండి నీటిని పంపింగ్ చేసి తొందరలోనే నీటిని నైన్త్ ప్యాకేజీ కెనాల్ ద్వారా విడుదల చేయిస్తానని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు రాజు నాయక్, హీరు నాయక్, రాములు నాయక్, యశ్వంత్, హరిసింగ్, రాంసింగ్, తిరుపతి,నంద రాజు,కిషన్, లష్కర్ పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డి గారిని గెలిపించండి.....

**-మన్నెంపల్లి మాజీ సర్పంచ్ మేడి అంజయ్య**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఫిబ్రవరి 22 :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ కూడళ్ళలో గోడ ప్రతులు అంటించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ బలపర్చిన నరేందర్ రెడ్డి గారిని గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యలు,ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి కృషి చేస్తారని కోరారు. ఈ రోజు హైదరాబాద్ లో ఉన్న కార్పొరేట్ విద్య సంస్థలకు ధీటుగా కరీంనగర్ లో అనేక విద్యా సంస్థలను నెలకొల్పి కార్పొరేట్ విద్యను మనకు అందుబాటులో ఉంచిన విద్యావేత్త నరేందర్ రెడ్డి అని తెలిపారు. బీజేపీ,బీ ఆర్ ఎస్ వాళ్ళు చెప్పే అబద్ధపు ప్రచారాలు నమ్మవద్దని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు తూముల శ్రీనివాస్ నాయీ,ఇందిరానగర్ గ్రామశాఖ అధ్యక్షులు చక్రం అంజన్న,సుదగోని శ్రీనివాస్,జాఫర్ పాల్గొన్నారు.


## యూరియా బస్తాలు ఎక్కువ లేవని రైతులు ఆందోళన చెందవద్దు



**చురకలు విలేఖరి చిగురుమామిడి ఫిబ్రవరి 22 :** కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం, మండల కేంద్రము లో విలేకర్ల సమావేశంలో చిగురు మామిడి మండల వ్యవసాయ అధికారి రాజుల నాయుడు మాట్లాడుతూ యాసంగి పంట సాగు కోసం అవసరమైన యూరియా మండలానికి అందజేయడం జరుగుతుందనీ, యూరియా స్టాక్ లేదు అన్న వదంతులను నమ్మి రైతు సోదరులు ఆందోళన చెందవద్దన్నారు. ఈరోజు మండలంలోని చిగురుమామిడి సహకార సంఘంలో 888 బస్తాలు వున్నాయి,ఇందుర్తి సహకార సంఘంలో 900 బస్తాలు, రేకొండ సహకార సంఘంలో 562 యూర్యా బస్తాలు అందుబాటులో ఉన్నాయన్నారు, రానున్న 4-5 రోజుల్లో మరో 8000 బస్తాలు దశల వారీగా రైతులకు సహకార సంఘం ద్వారా అందజేస్తామనీ, రైతులు ,ఆందోళన చెందవద్దని ఆయన అన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళ్లు

**చురకలు విలేకరి, కోరుట్ల, ఫిబ్రవరి 22 :** కోరుట్ల పట్టణం లోని జువ్వాడి భవన్ లో శనివారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా సేవలందిస్తూ దేశానికి అమూల్యమైన కృషి చేశారని, స్వాతంత్ర్య సమరయోధుడిగా ఆయన పాత్ర మౌలానా ఆజాద్ స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్ర పోషించారని, మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ,



సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి నాయకులతో కలిసి భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని, ఖిలాఫత్ ఉద్యమం, అసహాయోగ ఉద్యమం, భారత విడిపోరాటంలో ఆయన ముస్లింలను పెద్ద ఎత్తున చైతన్య వంతులను చేశారని, బ్రిటిష్ ప్రభు త్వానికి వ్యతిరేకంగా గట్టి మాటలు మాట్లాడి అనేక సార్లు జైలుకు వెళ్లారన్నారు. ఆయన సేవలు భారతదేశ విద్యా వ్యవస్థలో చిరస్థాయిగా నిలిచిపోయాయని, ఆయన సేవలను గుర్తించేందుకు ప్రతి సంవత్సరం నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవంగా పాటిస్తున్నారన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ నిస్వార్థ సేవలతో భారతదేశానికి విద్యా విప్లవాన్ని తెచ్చారు అని ఆయన చూపిన మార్గంలో నేటి యువత ముందుకు సాగి దేశ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల గంగాధర్, నయీమ్, సొగ్రాభి,వసీం,మచ్చ కవిత, అహ్మద్ అబ్దుల్ ఖయ్యూం,నరసయ్య పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జీవిత బీమా తీసుకొని కుటుంబానికి అండగా నిలవండి

**-ఏ జి ఎం సురేష్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మహబూబాబాద్) ఫిబ్రవరి 22 :** జీవిత బీమా తీసుకొని కుటుంబానికి అండగా నిలవాలని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజీఎం అట్లా సురేష్ అన్నారు. శనివారం అంగోత్ శంకర్ కూతురు అజ్మీర కావ్యకు 5 లక్షల 64 వేల 258 వేల రూపాయల చెక్కును టిపిసిసి సభ్యుడు నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా జంగిలికొండ గ్రామపడిది రోటిబండ తండాలో గత ఆరు నెలల క్రితం అంగోత్ శంకర్ 30 వేల రూపాయల పాలసీ శ్రీరామ్ ఇన్సూరెన్స్



ద్వారా తీసుకోవడం జరిగింది. అతను ఇటీవలే గుండెపోటుతో మరణించగా ఆయన నామిని అయిన కూతురుకు 5,64, 258 అందజేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేసుకొని డబ్బులు ఆదా చేసుకోవాలని పేర్కొన్నారు. దురదృష్ట వశాత్తు పాలసీ హోల్డర్ మరణిస్తే వారి కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. వరంగల్ డివిజన్ మేనేజర్ బండి వినయ్ భూపా లపల్లి బ్రాంచ్ మేనేజర్ సంతోష్, మహ బూబాబాద్ మేనేజర్ శరత్, అలాగే ఇన్సూరెన్స్ డివోలు చాగంటి రాములు, జ్యోతుల మంజుల,పబ్బతి సుధాకర్ , యూనిట్ మేనేజర్లు సాయికుమార్ , శివలాల్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండండి

**-పట్టబద్దుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించండి**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 22 :** ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ జిల్లాల పట్టపదుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా శనివారం సుల్తానాబాద్ లో స్థానిక నాయకులతో ఇంటింటా ప్రచారం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు



మాట్లాడుతూ...రాష్ట్రంలో నిరుద్యోగులకు, పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగులకు అనేక ఉద్యోగాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికను రేవంత్ సర్కార్ సిద్ధం చేస్తుందన్నారు. గడిచిన ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని అన్నారు. పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే పట్టణంలో పలు ప్రైవేట్ పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, చిలుక సతీష్, దున్నపోతుల రాజయ్య, ఊట్ల రమ, బిరుదు కృష్ణ, వేగోళం అబ్బయ్య గౌడ్, కుమార్ కిషోర్ అమీర్ శెట్టి తిరుపతి తదితరులున్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి



**చురకలు విలేకరి, బీర్పూర్, ఫిబ్రవరి 22 :** బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని బీర్పూర్ మండల బిజెపి అధ్యక్షుడు ఆడెపు నర్సయ్య అన్నారు. శనివారం బీర్ పూర్ మండల కేంద్రంలో పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చిన్న మైల్, బిజెపి బలపరస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాస రమేష్, గర్షకుర్తి రమేష్, సీపతి రమేష్, బండారు రవి. లక్ష్మణ్, శ్రీనివాస్, లింగన్న, గంగాధర్, భూమేష్, కిరణ్, సుభాష్, నగేష్, సతీష్, రాజు, జగదీష్, నరేష్, విష్ణు, మహేష్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బ్లాక్ దందాను నివారించాలి

**-బండారి శేఖర్ డిమాండ్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 22 :** జిల్లాలో యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఒక ప్రకటనలో అన్నారు. రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. యూరియా కోసం రైతులు రోజుల తరపడి ఎదురుచూడాల్సిన పరిస్థి



ఏర్పడిందని అన్నారు. రైతులే రోడ్ల మీదకు వచ్చి ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం యంత్రాంగం కండ్లు మూసుకొని గాడిదపండ్లు తోముతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెనకటి రోజులను చూపిస్తుందని విమర్శించారు. యూరియా కొరత జిల్లా అంతట నెలకొందని ప్రభుత్వ యంత్రాంగం మొద్దు నిద్రలో, మాములు మత్తులో తులుతుందని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వ్యవసాయశాఖ అధికారులు, పెర్టిలైజర్ షాప్ యాజమాన్యాలు కుమ్మక్కు అయ్యి యూరియా కొరతను సృష్టించి బ్లాక్ లో ఎక్కువ రెట్లకు విక్రాయిస్తున్నారని ఆరోపించారు. యూరియాను బ్లాక్ చేయకుండా కొరత లేకుండా రైతులకు అవసరాలకు అనుగుణంగా సరఫరా చేయాలనీ డిమాండ్ చేశారు. లేని యెడల ఏఐఎఫ్ బి ఆధ్వర్యంలో రైతులతో కలసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## టీజీవోల భవన నిర్మాణానికి భూమి కేటాయించండి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 22 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో టీజీవోల అసోసియేషన్ కొరకు భూమి కేటాయించి భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించినట్లు అంతర్గా తాసిల్దార్ పెద్దపల్లి జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు తూము రవీందర్ పటేల్ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డిలు తెలిపారు. హైదరాబాద్ లో ఉస్మానియా యూనివర్సిటీ ఈసీఈ ఆడిటోరియంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ సమావేశం శనివారం జరిగింది. అసోసియేషన్ భవన నిర్మాణానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తూము రవీందర్ పటేల్ తెలిపారు. ఉద్యోగుల సమస్యలైనా పెండింగ్ బిల్లులు ఎన్నికల సందర్భంగా జరిగిన బదిలీలు పిఆర్సి మెడికల్ రీయంబర్స్మెంట్ ఈ హెచ్ ఎస్ మరియు సిపిఎస్ నుండి ఓ పి ఎస్ ల గురించి రాష్ట్ర సంఘ బాధ్యతలకు విన్నవించడం జరిగింది అని పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులతో రిటర్నింగ్ అధికారి సమావేశం

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 22 :** మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు పోటీలో ఉన్న అభ్యర్థులతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ఎన్నికలకు సంబంధించిన పలు వివరాలు వెల్లడించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. 394 మంది మైక్రో అబ్జర్వర్లు, 335 మంది జోనల్ అధికారులు, 2 వేల 606 మంది పోలింగ్ అధికారులు, 864 మంది ప్రిసైడింగ్ అధికారులు ఈ ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారని



తెలిపారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు మూడు లక్షల 55 వేల 159 మంది ఉండగా టీచర్స్ ఓటర్లు 27 వేల 88 మంది ఉన్నారని తెలిపారు. అందరికీ పోలింగ్ స్లిప్పుల పంపిణీ ప్రక్రియ జరుగుతోందని అన్నారు. పోలింగ్ నిర్వహిస్తున్న అన్ని జిల్లాలలో కలిపి 93 కామన్ పోలింగ్ స్టేషన్లు( టీచర్స్ అండ్ గ్రాడ్యుయేట్స్ ), 406 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 181 టీచర్స్ పోలింగ్ స్టేషన్లు, మొత్తం 680 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం పోలింగ్ సమయానికి 48 గంటల ముందు సమావేశాలు, ప్రచారం నిలిపివేయాలని అభ్యర్థులకు సూచించారు. సోషల్ మీడియా ప్రచారం, సందేశాలు పంపడం వంటివి 48 గంటల ముందే నిలిపివేయాలన్నారు. అభ్యర్థులు కావలసిన అనుమతుల కోసం వివిధ జిల్లాల్లో ఉన్న అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను సంప్రదించాలని అన్నారు. 100% పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ కి అనుసంధానం చేస్తామని తెలిపారు. అభ్యర్థులు తమకు ఏజెంట్ కావాలనుకుంటే దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్ ఆర్డిఓ మహేశ్వర్ పాల్గొన్నారు.

## రంజాన్ మాసం సందర్భంగా

# హుజూరాబాద్ డివిజన్‌లో సౌకర్యాలు కల్పించండి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికు మహమ్మద్ ముజహిద్ హుస్సేన్ విజ్ఞప్తి**

చురకలు విలేఖరి,హుజురాబాద్, ఫిబ్రవరి, 22 : శనివారం నాడు కరీంనగర్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ పమేలా సత్పతి ని హుజురాబాద్ డివిజన్ మస్జీద్&ఈద్గా, కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ గారు కలిసి వచ్చే నెల పవిత్ర రంజాన్ మాసం తేదీ అనగా మార్చి 2నుండి ఏప్రిల్ మొదటివారం వరకు రంజాన్ నెల ఉపవాసాలు కొనసాగుతాయి కనుక రంజాన్ ఉపవాసాలు ప్రారంభం అవుతున్నందున హుజురాబాద్ డివిజన్ లో ఉన్న అన్ని మసీదులకు,ఈద్గాలకు, కబ్రుస్థాన్లో పరిశుభ్రత చేయుటకు హుజురాబాద్,జమ్మికుంట పట్టణాలతో



పాటు ఇల్లంతకుంట,కేశవపట్నం సైదా పూర్,వీణవంక గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మసీదులలోని చుట్టుపక్కలలో పరిశుభ్రత చేయించటం,నీటి సౌకర్యం కల్పించడం మరియు మసీదులలో మున్సిపల్ మరియు గ్రామాలలోని మస్జిద్ లలో గ్రామ పంచాయతీల ద్వారా ప్రతిరోజు వాటర్ ట్యాంక్ ల ద్వారా నీటి సరఫరా చేయించడం, మస్జిద్ ఆవరణలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించటం,ఈద్గా కబ్రిస్తాన్లో పెరిగిన పిచ్చి చెట్లను తొలగించడం మరియు పండుగ రోజు ఈద్గాల వద్ద వాటర్ ట్యాంకర్,పండల్స్, సౌండ్ సిస్టం,కలరింగ్ మరియు మసీదుల చుట్టూ తాత్కాలిక లైటింగ్ లాంటి సదుపాయాలు కల్పించేలా మున్సిపల్,గ్రామపంచాయతీ అధికారులకు,రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉంటారు కనుక విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వాలని, హుజురాబాద్ పట్టణంలో ముస్లిం సోదరులకు ఒకటిన్నర ఎకరాల కబ్రిస్తాన్ స్థలం కేటాయించడం జరిగింది. దాని హద్దులు సర్వే ల్యాండ్ అధికారులచే సర్వే చేయించి హుజురాబాద్ మస్జిద్ కమిటీ వారికి భూమి ధ్రువీకరణ పత్రాలు అప్పగించాలని,సైదాపూర్ మండలంలోని ఎలాబోతారం గ్రామానికి చెందిన ముస్లిం కబ్రిస్తాన్ 8 గుంటల స్థలంలో ఓ వ్యక్తి కబ్రస్తాన్ స్థలాన్ని ఆక్రమించుకోవడంతో కబరస్తాన్ లోని సమాధుల వద్ద వెళ్లే దారి లేక ఇబ్బంది పడుతున్నారు కావున ఈ సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు.

# సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 22 :** కమాన్ పూర్ గ్రామ పంచాయతి పరిధిలో పలు కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ చేశారు. గోకుల్ నగర్ పరిధిలోని పేద కుటుంబానికి చెందిన గోపు రాజయ్య, ఇటీవల మరణించిన విషయం తెల్సిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ -2 బోనాల వెంకటస్వామి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కిలోల బియ్యంతో పాటు Rs. 2000/- రూపాయల ఆర్థిక సాయాన్ని



అందజేశారు. అలాగే అదే గోకుల్ నగర్ కు చెందిన లక్ష్మి మల్లు నరిగే పెద్ద మల్లయ్ అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించగా ఒక్కొక్కరి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 25కిలోల బియ్యం అందజేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఫౌండేషన్ ద్వారా ప్రతీ పేద భాధితుడికి సాయం అందించాలనే లక్ష్యం తోనే మా సంస్థ పనిచేస్తుందని అలాగే నిస్వార్థంగా పేద వారికి సాయం అందించడమే మా ఫౌండేషన్ సభ్యుల లక్ష్యమని ఈసందర్భంగా బోనాల వెంకటస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్,చెన్నోజు చంద్ర శేఖర్, దండే తిరుపతి, గుంజపడుగు నవీన్, కుక్కు వర ప్రసాద్, కామ సంతోష్ లతో పాటు గోకుల్ నగర్ కి చెందిన కుల పెద్దలు ఐన నరిగే మల్లేష్, కోరే బీరయ్య, కొమ్ము షేరాలు, తూండ్ల రాజన్న, కొమ్ము మల్లేష్, గోపు పర్వతాలు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టోల్ ఫ్రీ 1912 నంబర్‌ను

# సద్వినియోగం చేసుకోవాలి

**-జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ సాలియా నాయక్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 22 :** విద్యుత్ వినియోగ దారులకు నిత్యం అందుబాటులో ఉండి మరింత మెరుగ్గైన, నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీ నంబర్ సంప్రదిం చాలని జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ సాలియా నాయక్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో తలెత్తే ఇబ్బందులు, ట్రాన్స్ఫార్మర్ల ఫేయిల్యూర్లు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ , లోవోల్టేజి,బ్రేక్ డౌన్స్, ప్రమాద భరితంగా ఉన్న స్తంభాలు , వైర్ల గురించి,విద్యుత్ బిల్లుల సమస్యలు,పేరు మార్పు,బిల్లులలో తేడాలు, బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న , విద్యుత్ మీటర్లలో సమస్యలు, ఆగిపోయిన మీటర్లు, పోయిన మీటర్లు, విద్యుత్ సర్వీసుల సమస్యలు అనగా, నూతన సర్వీసు మంజూరు మరియు సర్వీస్ క్యాన్సలేషన్, అన్ని రకాల విద్యుత్ సేవలో ఉన్నటువంటి సమస్యలు, వివిధ రకాల విద్యుత్ సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందగలరని కోరారు. ప్రతి ఒక్క వినియోగదారుడు గుర్తుపెట్టుకునేలా టోల్ ఫ్రీ నంబర్ 1912 ను విస్తృతంగా ప్రచారం చేపడుతున్నామన్నారు. సాంకేతికతను జోడించి సత్వర ఫిర్యాదుల పరిష్కారం చేస్తున్నామన్నారు. కార్పొరేట్ కార్యాలయంలో 1912 కు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని, నిరంతరం ఉన్నత అధికారుల పర్యవేక్షణ జరుగుతుందని , 1912 కు వచ్చిన ఫిర్యాదులను సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. తద్వారా త్వరిత గతిన సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల

# విస్తృత ప్రచారంలో ప్రభుత్వ విప్ అడ్లూరి



**-నరేందర్ రెడ్డిని గెలిపించాలని పిలుపు**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 22 :** కరీంనగర్ ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగాశనివారం ధర్మపురి నియోజకవర్గం ధర్మారం ఎండపల్లి మండల కేంద్రాలతో పాటు వివిధ చోట్ల ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమా ర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిఆల్ఫోర్స్ విద్యాసంస్థలఅధినేత నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలి పించాలని పట్టభద్రుల ఓటర్లను కోరు తూ విస్తృత ప్రచారం నిర్వ హించారు. ధర్మారంలోవివేకానం ద,సాధన డిగ్రీ కళాశాలలు,మణి కంఠ,బ్రిలియంట్ పాఠశాలలను సందర్శించి లెక్చరర్లు, ఉపాధ్యా యులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యో గులకు అన్ని విధాల అండగా ఉంటుం దని, కళాశాలలకు సంబంధించిన పెండింగ్ ఫీజు రియంబర్మెంట్, విద్యార్థుల స్కాలర్ షిప్ ల విష యంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారాని కి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్ అడ్లూరి స్పష్టం చేశారు. అనంతరం పట్టణకేంద్రం లో పలు షాప్ యజమానులైన పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

